


# ఆద్యంతాల మధ్య

సివి. మురళి

"మీట్"! వాక్యంగానే ఏదో అ
మెదడులోమా కుదుపు. సంవత్సరాల ఏ
పూర్తయిన వంత్సత్రి....క్షితిజ్ కొంచ
కూర్చొని-తరువాత నెమ్మదిగా బైటకొ
తనకోసం తనలాటి మనిషి ఎదురుచూస్త
పోయేడు.

వేయి సంవత్సరాల భవిష్యత్తు
ఇక్కడ తనలాటి మనిషినే చూడటం!

ఎదురుగా వున్న వ్యక్తి దాదాపు
వున్న స్పోర్ట్స్ షర్ట్ తొడుక్కుని వు
వూపుతూ మూరంగా కనబడుతున్న ఇంటి
మాట్లాడకుండా అతనిని అనుసరించాడు
రించబడ్డ డ్రాయింగ్ రూమ్!

"లోపలికి రండి" అన్నాడు ఆ వ్య
వుగా వుంది. సంస్కారం, సభ్యత వున్న
"రండి. మీ ఇల్లే అనుకోండి
క్షితిజ్ ఆశ్చర్యపడ్డాడు. ఈ వ్య
కూడా తన కాలానికి చెందినట్టే వున్న
ఇంగ్లీషు మిశ్రమ భాష అంటే క్షితిజ్‌కి
భావం. ఇప్పుడీ వ్యక్తి ఎవరో అదే ఉచ్చా
మాట్లాడుతుంటే తనకి ఒకవిధంగా ఉపశ
ప్రయాణం చేసివచ్చిన మనుషులకు ఇచ్చే

పోయినట్టు—మిషన్‌లోనూ
బడి ప్రయాణం క్షణాల్లో
సేవు ఆమిషన్‌లో అలానే
చ్చాడు. మెట్లదగ్గిర, క్రింద
వుండటం చూసి ఆశ్చర్య

కి ప్రయాణం చేసికూడా

న ఈడువాడే! అతను చెక్స్
డు. సాదరంగా చెయ్యి
లికి రమ్మని ఆహ్వానించాడు.
జ్. ఆగది చక్కగా అలంక

. అతని కంఠస్వరం మృదు
షి కంఠం అది.
బి కంఫర్టబుల్"
వేషమేకాకుండా భాష
. తను మాట్లాడేతెలుగు,
వటినుండి కొద్ది న్యూనతా
ణతో, అదే పదజాలంతో
ంలిగింది. కాలమానంలో
ప్షన్ ఇలాగే వుంటుందా

అనుకున్నాడు.

మెత్తగా కూర్చోవడానికి సుఖంగా వున్న సోఫాలో మెల్లగా కూర్చుంటూ చుట్టూ గదిని అంతులేని ఆశ్చర్యంతో వింతగా చూశాడు. ఆ గది తన దేశానికి, తనకాలానికి అనుగుణంగా ఫర్నిష్ చేయబడి వున్నది. గోడ బొమ్మలు, గుమ్మాలతెరలు, తివాచీ అన్నీ ఇరవై రెండో శతాబ్దానికి చెందినవే! తను కూర్చున్న సోఫా మందమైన లెదర్‌తో కుట్టబడి. ఎంతో హాయిగా వుంది.

"మీకు ఆశ్చర్యంగా వుంది కదూ?" అన్నాడు

ఆ వ్యక్తి స్ఫురద్రూపి. దాదాపు తన ఎత్తువున్నాడు. బరువు కూడా అంతే వుండవచ్చు.

హెయిర్ డ్రెస్సింగ్ కూడా దాదాపు తనలాగే వుంది. భుజాలు దాటకుండా కత్తిరించబడ్డజుట్టు, చెవులలోకి మరీక్రిందకి రాకుండా సైడ్ బర్న్స్.

దాదాపు తనను హేళనగా ఇమిటేట్ చేస్తున్నట్టుగా వుంది ఈ వాలకం.

"ఈ సస్పెన్స్ దుర్భరంగా వుంది." అన్నాడు క్షితిజ్ నెమ్మదిగా పొడిగా "నేను వేయి సంవత్సరాల భవిష్యత్తులోకి ప్రయాణం చేసి చివరికి వర్తమానంలోకి వచ్చానని తెలియడం కొంచెం అసహజంగా వుంది"

యువకుడు నవ్వేడు


"మీరు అలా అనుకోవటంలో ఏ మాత్రం అసహజంలేదు. నాగరికత ఎప్పుడూ చక్రభ్రమణంలో తిరుగుతూనే వుంటుంది. ఎక్కడ

ప్రయాణం ప్రారంభమౌతుందో మళ్ళీ అక్కడికే చేరడం జరుగుతుంది. అది ప్రకృతి న్యాయం. ఆ....! చెప్పం మరచిపోయాను. నా పేరు బిజార్ పదకొండు- మీరు నన్ను బిజ అని పిలవొచ్చు. మీపేరు నాకు తెలుసు. మిమ్మల్ని పేరుతో పిలిస్తే కుఅభ్యంతరం లేదనుకుంటాను." అని ఆగిపోయాడు.

"మీరు నన్ను నా పేరుతో పి వొచ్చు. కాని నా పేరు మీకేలా తెలిసింది. అయినా నా కర్థం కానిది కటుంది. నేను వదిలిన భూమికి ఇన్ని సంవత్సరాల తర్వాత నేను రిగి వచ్చినదానికీ ఆట్టే తేడా కనపడకపోవడం నాకు వింతగా వుంది '

"అన్నీ నెమ్మదిగా మీకు అర్థ అవుతాయి. ప్రస్తుతానికి నేను చెప్పగలిగేది మాత్రం ఇదే. ఎత్తుపల్లా గా, చీకటి వెలుగులూ, పగలూ—రాత్రులూ, పాజిటివ్—నెగిటివ్, స్—మైనస్, ప్రగతి—తిరోగతి, డార్క్ఏజ్ -రినయజాన్స్, ఇవన్నీ సైక్లికల్‌గా బాలన్సింగ్ ఫెనొ మెనా అంతా మీకు తర్వాత విశ రిస్తాను" అన్నాడు బిజార్.

"వేనొప్పుకోను" అన్నాడు ఉ క్. నా లెక్కల ప్రకారం ఈ ఎత్తు పల్లాలను దాటి మానవజాతి మ న్నత ప్రగతి సాధించి వుం టుంది. నేను భూమిని వదిలిన నాటి ఆ అవకాశం, అందుకు కావ లసిన విషయపరిజ్ఞానం అంతా మాన ళికి అందుబాటులో వున్నాయి. నా తర్వాత పదెనిమిది వందల సంవ రాల్లో ఆ ప్రగతిని సాధించివుంటా రని నేననుకున్నాను. అందుకేనేను ఆ న్నికూడాదాటి ఇంకోమూడు వందల ఏళ్ళ భవిష్యత్తు లోకి వచ్చా నా శతాబ్దానికి చెందిన మనుషు లకీ వారి వంశీయులకీ ఎన్నో తరాల రంగా, ఇన్నేళ్ళు మానవాళి ఎలాపరిణితి చెందుతుందో వూహిం లేనంత దూరానికి పోదామని నిశ్చయించుకుని నేనీ ప్రయాణాన్ని పెట్టాను. ప్లీజ్! మీకు అభ్యంత రం లేకపోతే నేను మిమ్మల్ని కొన్ని ప్రశ్న లడగాలనుకుంటున్నాను.




"అడగండి" అన్నాడు బిజార్ స్వచ్ఛంగా నవ్వుతూ,

"ఇప్పు నేనెక్కడ వున్నాను? మీరెవరు? మీరు నా భాషలో ఎలా మాట్లాడ గలుగుతున్నారు? మీ వేషధారణ ఇంచుమించు నాలాగే వుంది. ఎందువలన?"


"ఓ అదా!" తేలిగ్గా నవ్వుతూ అన్నాడు బిజార్. "కాలమానంలో ఏదో కొంతవరకూ చూపగల మెషిన్స మా వద్ద వున్నాయి మీ రాకకు

*With best compl ments from :*

**R jam Paper Cutting Works**

**64, Mannar Swamy Koil Street,**

**Royapuram, Madras**




పదేండ్లకు ముందే వాటి రీడింగ్స్‌ను బట్టి మే ం అర్థం చేసుకున్నాము. కాల ప్రయాణికుడికి కావలసిన ఏర్పాట్లు చేం డానికి ఆ విధంగా సాధ్య మైంది."

"ఒక్క ప్రయాణికుడికోసం ఇంత శ్ర ం తీసుకున్నారా?" అని అడిగాడు క్షితిజ్.

"శ్రమ ఏమీ లేదు. మా వద్ద వున్న ుక్నాలజీవల్ల ఇదే మంత కష్టంకాదు. అసలు మీ లాంటి ప్రయాణీకు కోసం మేము ఎదురు చూస్తున్నాము. మీ నుండి తెలుసుకోవలసి ి ఎంతో ఉందని మా నమ్మకం."

"నేను వదిలిన ప్రపంచానికీ, ఇప్పుడు ను ప్రవేశించిన దానికీ అత్యంత క్లిష్టమైన తేడాలున్నాయా? ఆ వ ర్పులు నాకు ఏమాత్రం అర్థం కాని స్థాయిలో వున్నాయా?"

"కొద్దిగా ఉండొచ్చు." అన్నాడు ః ార్ కాని మా సాంకే తిక పరిజ్ఞానంకాలా ఉన్నతమైనది. మాకు లియని భౌతిక శాస్త్ర విషయాలు దాదాపు లేనే లేనుకుంటాను. ఆయితే మాకు అర్థంకాని మాకు ఇంకా కొరుకుడు పడనిది కొంత విజ్ఞ ం వున్నది"

క్షితిజ్ నవ్వేడు. "తెలిసినదానికన్నా, తెలియనిది ఎప్పటికీ చాలా ఎక్కువగా వుండటం అనేది జ్ఞానమందిరాల్లో ప్రవేశించిన వారికి అనుభ వైకవేద్యం. నా యుగంలోనూ అంతే! మా తెలిసినది చాలా తక్కువ తెలుసుకోనాలన్న దుగ్ధ మమ్మల్ని ప్రేరేపిం జ్ఞాన సముపార్జనలో, విశ్వరహస్యాల్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాసత మమ్మల్ని ఆలోచనల చివరకు బలవంతంగా లాగింది. నేనిక్కడి ః ్ంది మిమ్మల్నిగురించి తెలుసుకోవడానికి. మీ టెక్నాలజీని అర్థంచేస ానడానికి! మేము నేర్చు కోదగిన విషయాల్ని చెప్పడానికి మీకు అభ్య ంరం ఉండదనుకుంటాను"

"ఓ! నో! తప్పకుండా మీకు కావ సిన విషయాల్ని మీరు తెలుసుకోవచ్చు. కాని ముందుగా మిమ్మల్ని మీరు ప్రయాణంచేసిన చేసిన ఈ టైమ్ మెషిన్‌ని మేము కొన్ని ప క్షలు చేయాలి. మీవల్ల మాకూ మావల్ల మీకూ ఏమాత్రం హాని ః గకుండా వుండాలంటే ఇది చాలా ముఖ్యం. ఏమంటారు?", అన్నా ం బిజార్.

"మీరు చెప్పినది నిజమే. నాకు కల్చరల్ ాక్ లేకుండా ఒక విధంగా నా ప్రయాణం సుఖాంతమైంది. మనకు టెక లాజికల్ బయలాజికల్ షాక్‌లు లేకుండా మనం జాగ్రత్తలు తీసుకో సం అవసరమని నేనూ ఒప్పుకుంటాను." అన్నాడు క్షితిజ్.

"ఒకటి మీరు అంగికరించాలి. మేము మిమ్మల్ని ఏవిధంగానూ శంకించడంలేదు. మాకు హాని చేయాలన్న వుద్దేశం మీకు లేకపోవచ్చు. కాని మీతో ప్రయాణంచేసి వచ్చిన బాక్టీరియా మాకు హానికరం కావచ్చు. అలాగే మీ మెషిన్‌కూడా సూక్ష్మజీవులకు ఆలవాలమై వుండి, వాటినుండి మాకు ఆమ్యూనిటీ (భద్రత) లేకపోవచ్చు. ఈ వాతా వరణంలో మార్పుచెందిన ఆ బాక్టీరియా మీకుకూడా ప్రమాదకరం కావచ్చు ఇవేమీ కాకుండా మీటైమ్ మెషిన్ చేయబడ్డ లోహాలకి, రసాయనాలకీ ఇక్కడవున్న వస్తువులకీ రియాక్షన్ వుండి ప్రమాదకరం కావచ్చు. ఈ పరీక్షవల్ల మీకేమీ ఇబ్బంది వుండదనీ, మీ మెషిన్‌కి ఏమీ డామేజ్ జరగదనీ నేను హామీ ఇస్తున్నాను. దయవుంచి ఈ ప్రశ్నలకి సమాధానం చెబితే మనం పని ప్రారంభించవచ్చు!"

క్షితిజ్ నవ్వేడు "అడగండి"

"మొదట మా పరికరాలు వేసిన లెక్కలు కరెక్టుగా వున్నాయో లేదో చూడాలి. మీరు కాలంలో ఏ పాయింట్ నుండి బయల్దేరారు?"

"ఇరవై రెండో శతాబ్దంలో. సరిగ్గా చెప్పాలంటే మానవ కాలెండర్ ప్రకారం రెండువేల రెండు వందల యాభై తొమ్మిదిలో. అప్పుడు మాకు క్రీస్తు శకం వాడుకలో వుండేది."

"మీ నాగరికత ఎటువంటిది?"

"మా మట్టుకు మేము చాలా ఆధునికులమనుకునేవాళ్ళం. స్పేస్ ఏజ్ మనుషులం అనుకుని గర్వించేవాళ్ళం. మా రాకెట్లు ప్లూటోను దాటి ఆల్ఫా సెంటారివైపు ప్రయాణం సాగించడం మొదలుపెట్టాయి. సూర్యమండలంలో దాదాపు అన్ని గ్రహాల్లో మానవస్థావరాలు అభి వృద్ధి చెందాయి శని, శుక్రుడు, సాటర్న్ గ్రహాల్లో మహా నగరాలు కట్టబడ్డాయి. సూర్యమండలం దాదాపు మానవుడితో జయింపబడ్డది. జయింపబడటం అన్నమాట ఇక్కడ ఒక విధంగా తప్పు అనుకుంటాను. ఆ జయం యుద్ధ ప్రాతిపదికమీద జరిగినటువంటిది కాదు. మిలిటరీ సెన్స్ దానితో ఏమాత్రం లేదు. అణురహస్యాలు పూర్తిగా అర్థం చేసు కున్నారు నా సమకాలీన శాస్త్రజ్ఞులు. కాని మాకు తెలియని విష యాలు ఈ సృష్టిలో ఇంకా ఎన్నో ఉన్నాయనికూడా గ్రహించాము." కొద్దిపాటి సిగ్గుతో ఎర్రబడ్డ ముఖంతో ఆపాడు క్షితిజ్.

"మీకదంతా అతి పురాతనంగా, అతి అనాగరికంగా కనిపిస్తోంది కదూ?"


"లేదు లేదు! మీరు ఆపకండి" అన్నాడు బిజార్.

"సామాజికంగా మేము బాగా వెనకబడి వున్నామనే చెప్పవచ్చు ఆర్థిక అసమానతలు పూర్తిగా లేకుండా చేశాము. చరిత్రలో మొదటి సారిగా మానవులు ఆర్థిక ఇబ్బందులు లేక కేవలం విజ్ఞాన సముపార్జన కోసం వారి కాలాన్ని వెచ్చించడం మొదలు పెట్టారు. దాదాపు ప్రతి వ్యక్తి ఒక సైన్‌టిస్ట్‌గా మారారు. బయలాజికల్, ఫిజికల్, కమర్షియల్, సైకలాజికల్, ఇంజనీరింగ్‌లోని వివిధ శాఖలూ, వాటి ఉపశాఖలు అతి త్వరగా అభివృద్ధి చెందాయి.

దేశాలమధ్యా, ప్రభుత్వాలమధ్య సామరస్యం పెరిగి మొదటి సారిగా యుద్ధాలమీద ఆసక్తి తగ్గిపోయింది. సర్వమానవ సౌభ్రాతృత్వం అన్నది అప్పటివరకూ ఒక స్లోగన్ మాత్రమే. చరిత్రలో మొదటిసారిగా సకల దేశ ప్రజలూ సమిష్టిగా కలిసి పనిచేయడం ప్రారంభించారు. వారి ధ్యేయం జ్ఞానసముపార్జన మాత్రమే! ఆకలిని పూర్తిగా జయించారు. అనారోగ్యం అన్న పదానికి మా కాలంలో చాలామందికి అర్థం తెలియదు,"

"అధికారం ఎవరిచేతుల్లో వుండేది?" మధ్యలో అడ్డొచ్చాడు బిజార్.

"అధికారం అన్న పదానికి వున్న పురాతన నిర్వచనం పూర్తిగా అర్థరహితం అయినది. ఎవరికీ ఎవరిని అదుపులో పెట్టవలసిన అవసరం. రక్షించవలసిన అవసరం, నిరంకుశంగా అందరినీ ఆకట్టుకోవాలన్న




తాపత్రయం, వారిని కంట్రోల్ చేసి అందు... వచ్చే వ్యక్తిగత, రాజకీయ, ధనగతమైన నిరంకుశాధికారానికి ... పత్రయం పోయింది. బలవంతుడైన వ్యక్తులకీ బలహీనులకీ వున్న ...డాలు పూర్తిగా సమసిపోయాయి. ఎవరినీ శాసించే అధికారం ఎవరికీ లేని సమాజం అది." ఆగాడు క్షితిజ్.

"మీ రోదసీ యాత్రల గురించి చెప్ప... ప్లూటోను దాటి దగ్గర్లో వున్న ఆల్ఫా సెంటారీ నక్షత్ర మండలం ...పు ప్రయాణాలు మొదలైనాయన్నమాట!"

"నాకు తెలిసినంతవరకూ అంతే ?" అన్నాడు క్షితిజ్, "నేను వదలిన నాటికి ఇంతకన్నా వేరే ఏమీ జర... దనుకుంటాను."

"అద్భుతం!" అన్నాడు బిజార్" పరమాద్భుతం!" అంటూ నెమ్మదిగా లేచి నిలనిడ్డాడు.

"ఇక నేను వెళ్లాలి. మా మెషిన్స్ ...మ్మల్ని, మీ టైమ్ మెషిన్నీ, పరీక్షించడానికి సిద్ధంగా వున్నాయి. ... పరీక్ష కొద్ది రోజులు పట్టవచ్చు. కాని మీకు ఈ సమయంలో ఏ మా...త్రం ఇబ్బంది కలగకుండా చూసుకుంటాము. మీరు హాయిగా వుండ...వచ్చు. ఈ ఇల్లు మీది మీకు కావలసిన సదుపాయాలన్నీ ఇందులో వు...న్నాయి. కాని మిమ్మల్ని ఒకటి అర్థించక తప్పదు. మీరు ఎట్టి పరిస్థిత...ల్లోనూ బయటకు మాత్రం వెళ్ళవద్దని హెచ్చరిస్తున్నాను. మీ క్షే...మం దృష్ట్యా ప్రస్తుతానికి ఈ ఆంక్ష విధించవలసి వచ్చింది. మీరు బయ...టకు వెళ్ళవలసిన సమయం వచ్చినప్పుడు మీకు తప్పక తెలియజేస్తాము" అని, చిరునవ్వు నవ్వి గదిలో నుండి బయటకుపోతూ వీడ్కోలుగా చేయి వూపాడు బిజార్. బయట ఏదో విమానం ఎగిరిన శబ్దం వినిపి...ంచింది.

బిజార్ వెళ్ళిపోయాక క్షితిజ్ ఒక్క...డే కూర్చుని ఆలోచనలో మునిగి పోయాడు. ఇలాంటి అనుభవం ఎ...దురౌతుందని అతనే నాడూ అనుకోలేదు.

అతడు మొట్ట మొదటి కాలప్రయాణికుడు కాదు. అతని కాలంలో ఎందరో ఆ దిశగా పయనించారు. కాని తిరిగి ప్రయాణంలో వెనక్కి వెళ్ళి గమ్యాన్ని చేరితే బహుశా చరిత్రలో అతడే మొదటివాడు కావచ్చు. కాని ఆ ప్రయాణం చాలా ప్రమాద భరితం. అతడు ఏ మాత్రం భయపడకుండా ఆ నిర్ణయాన్ని ...సుకున్నాడు. ఒక ప్రత్యేక కారణంతో భవిష్యత్ ప్రయాణాన్ని వే...యి ఏళ్ల దూరానికి తీసుకు వెళ్ళాడు. తన గమ్యాన్ని అంత దూరంలో ఉంచడంలోని ఆంతర్యం ఏమిటంటే మానవాళి ప్రగతి ఆనాటికి అనూహ్యమూ, అభిలాషణీయమూ అయివుండవచ్చనే వూహా మాత్రమే! ఆ నాటికి మానవుడు సర్వవిధాలా నూతన మానవుడు, బహుశా ఆదర్శ మానవుడుగా ఆవిర్భవించి వుంటాడనే యోచన కూడా ఈ నిర్ణయానికి బలాన్నిచ్చింది,

ఒక విధంగా చూస్తే బజార్ చెప్పినదాన్నిబట్టి తాను చూస్తున్న ప్రపంచాన్ని సమన్వయం చేస్తే వచ్చే సమాధానం చాలా నిరుత్సాహకరం. ఏదో గొప్పగా కనిపించే సాంకేతిక ప్రగతి తప్ప ఏ మాత్రం మార్పురాలేదు. మానవాళి ఒకే రకమైన రంగుల రాట్నంలాంటి చరిత్రలో పరిభ్రమిస్తున్నట్లుగా వుంది. పరిసరాల్లో ఏ మాత్రం మార్పు లేదు. ఈ వెయ్యి సంవత్సరాల్లో భూమి మీద మౌలికంగా ఏ మాత్రం మార్పు లేదు.


అతడిని భరించలేని నిస్సత్తువ ఆవరించింది. కానీ అంతలోనే "నా ఆలోచనలు ఒక రకంగా అర్థరహితం నేనింకా వీరి ప్రపంచాన్ని చూడనేలేదు. పూర్తిగా చూడక ముందే నిర్ణయాలకు రావడం చాలా తప్పు" అని సర్ది చెప్పుకున్నాడు.

బిజార్ చెప్పింది నిజమేనా? లేక ఇంకా తెలియని రహస్యాలేమన్నా వున్నాయా? వేయి మానవసంవత్సరాల కాలగమనం మానవాళిలో కొద్ది సాంకేతిక విలువలతో సరిపెట్టుకున్నదా? ఇంత కంటే ప్రధానమైన మార్గాల్లో పయనించనే లేదా? మైగాడ్! ఎంత పొరపాటు జరిగిపోయింది.మానవుల మీద వారి మేధా సంపత్తి మీద అంతకు ముందున్న నమ్మకం, గౌరవం కొద్దిగా సడలి నిస్పృహ ఆవరించింది.

నేను ఇంత శ్రమ పడ్డది నూతన మానవుణ్ణి కనుక్కోవడానికి! నాకు కనిపించింది, దాదాపు అన్ని విధాలా నన్ను అనుకరించిన వ్యక్తి అదే వేషం— అదే అలవాటు భౌతికంగా మాకు పోలికలు లేకపోయినా బిజార్ ఇరవై రెండో శతాబ్దంలో ఎందరో మానవుల తాలుకు ప్రతిబింబం- అదంతా హాస్య నాటకంలా తమాషాగా ఎగతాళిగా వుంది.

కొంతసేపాగి క్షితిజ్ తను బసచేసిన బిల్డింగ్ లోపల ఏమి వున్నాయో చూడటం ప్రారంభించాడు- ఆ ఇంటిలో మూడు గదులున్నాయి ఇరవై రెండో శతాబ్దంలో తాము వాడిన వస్తువులన్నీ ఆ గదిలో వున్నాయి సోలార్ కిచెన్, ఆటోమాటిక్ టెంపరేచర్ కంట్రోలర్, హోమ్ కంప్యూటర్ హోలో వీడియోగ్రామ్, ఇంకా ఇతర గృహావసర పరికరాలు వున్నాయి— అవన్నీ బ్రాండ్ న్యూ! బాగా పనిచేస్తున్నాయి— మెల్లెక్కి టెరేస్ మీదికి వెళ్ళాడు. చుట్టూ చూశాడు,

కనుచూపు మేర వరకు పచ్చటి మైదానాలతో బయట ఎంతో అందంగా వుంది- ఆకాశం మబ్బు తునక లేకుండా నిర్మలంగా నీలంగా



పున్నది.

ఈ ఒక్క ఇంటినీ ఇంత దూరంగ ఎందుకు కట్టారో! బిల్డింగ్ అంతా ఫైర్ ప్రూఫ్ ప్లాస్టిక్‌తో కట్టబ డి— ఒక మనిషికి కావలసిన సదుపాయాలన్నీ వున్నాయి అందులో. జార్‌ని ఈసారి అడిగి తీరాలి! అంటు వ్యాధుల భయానికి తనని ఈ ఇంట లో ఒంటరిగా వుండమనడంలో బిజార్ వుద్దేశ్యం ఏమిటి. తన సమక్షంలో న్నప్పుడు బిజార్ ఏమాత్రం బెరుకు జంకు లేకుండా వున్నాడు— రియ కన్ గురించి ఆలోచిస్తున్న వాడైతే అంత నిబ్బరంగా ఎలా వుండ గల డు? ఒకోసారి సైంటిస్టులు ఇలాంటి అజాగ్రత్త పనులు చేస్తుంట ని సరి పుచ్చుకొన్నాడు- చిన్నగా నవ్వుకొని మెట్లుదిగి క్రిందకు దిగి వచ్చాడు.

తన టైమ్ మెషిన్ ఎలావుందో కసారి చూసుకుని కాసేపు విశ్రాంతి తీసుకుందాం అనుకుని తలుపు వ కు వెళ్ళాడు — ఈ నాలుగు రోజుల టైలు అయిపోతే చేయాల్సిన పని గాలా వుంది— అతడు ఇంటి నుంచి బైటకొచ్చాడు.

టైమ్ మెషిన్ పార్క్ చేసిన స్థలా కి వెళ్ళి చూస్తే అది అక్కడ లేదు— ఏ మాత్రం ఛాయలు లేకుండా యమై పోయింది.

o o o

రెండు రోజుల తర్వాత బిజార్ తిరి వచ్చాడు. విడియో హాలో ప్రోగ్రామ్‌ని చూస్తూన్న క్షితిజ్ అతని రాకన గమనించలేదు.

"హల్లో" అన్నాడు బిజార్ స్నేహ పూర్వకంగా నవ్వుతూ. "ఎలా గడిపారి రోజులు?"

క్షితిజ్ తలెత్తి చూసి మందహాసం శాడు.

"టైమ్ లాగ్ నుండి కాస్త విశ్రాం తీసుకున్నాను."

"మీకు బోర్‌గా అనిపించలేదనుకుం టాను"

"లేదు. నిజం చెప్పాలంటే ఇంకా ను. కాని మరికొద్దిరోజుల్లో ఆ పరిస్థితి రావచ్చు" అన్నాడు క్షితిజ్.

"ఇంతకీ మీరు నా టైమ్ మెషి ని ఏంచేశారో తెల్సుకో వచ్చునా!" తన మనస్సులో వేధిస్తున్న శ్నని అడిగాడు క్షితిజ్,

## అ న ర్థా లు

1 ధరలు-చుక్కలు:- ప్రేయసీ ప్రియులు.

2 ఆకాశం:- సూర్య చంద్రులు చిత్రాలు గీసే
అపూర్వ కేన్వాస్

3 ప్రపంచం:- స్టోరేజి గోడౌన్.

4 కాలేజి సర్టిఫికేట్:- ఖాళీగా తిరగడానికి
పనికొచ్చే పర్మిట్

5 కళాశాలలు:- కాలక్షేపం మందిరాలు.

6 దైవ మందిరాలు:- యువతీ యువకుల
పాలిట బృందావనాలు.

7 ఆనందానికి తార్కాణం:- పగిలిన
సీసాలు, నిండిన యాష్ట్రేలు,

రేపూరి రాజేష్

"తప్పకుండా! మీ అనుమతి లేకుండా దానిని తరలించినందుకు మమ్మల్ని క్షమించాలి. మా టెస్టింగ్ మెషిన్స్ అన్నింటినీ ఇక్కడికి తీసుకురావడంకన్నా మీ మెషిన్‌ను తీసుకెళ్ళడమే తేలికని అలా చేశాం. మీకేమైనా అభ్యంతరమా? కొద్దిరోజుల్లో తిరిగి యిక్కడికి తీసుకొచ్చి పెట్టేస్తాం సరేనా."

"ఫర్వాలేదు. అలాగే చేయండి" అన్నాడు క్షితిజ్. అతడి ఆరాటం కొద్దిగా తగ్గింది.

ఇంతలో మరోవ్యక్తి గతంలో ప్రవేశించాడు. ఆ వక్తి వయసు మళ్ళినవాడిలా వున్నాడు. అతని కళ్ళు అనిర్వచనీయమైన కాంతితో మెరుస్తున్నాయి. క్షితిజ్ వంక కన్నార్పకుండా చూస్తూ వచ్చి బిజార్ ప్రక్కన నిలబడ్డాడు.


"ప్లీజ్ కూర్చోండి" అన్నాడు క్షితిజ్.


"చూడండి క్షితిజ్. ఇతడు నా సహోద్యోగి. ప్రయోగ్ నెంబర్ మూడు. మీ పరిచయం చేసుకోవాలని వచ్చాడు. ఇతడు పురాతత్వ శాస్త్రజ్ఞుల బృందంలో ఒకడు. అతడు చాలా ముఖ్యమైన విషయాలు తెలుసుకున్నాడుట, మీకు పరిచయం చేయమనీ మీ వద్దనుండి స్వయంగా మిగిలిన సంగతులు తెలుసుకోవాలనీ నన్ను కోరితే సరేనని వెంటబెట్టుకు వచ్చాను. మీకు అభ్యంతరం లేకపోతే అతనితో మీరు మాట్లాడవలసి వుంటుంది. సరేనా?"

"తప్పకుండా. ఇంతకి మీరేం అడగదల్చుకున్నారు?" అని క్షితిజ్ ఆసక్తితో ప్రయోగ్‌ని చూసేడు.

ప్రయోగ్ కంఠం మెత్తగా సంస్కారయుతంగా, హిప్నటైజింగ్‌గా వుంది. ఆ కంఠంలోనుండి వస్తున్న శబ్దతరంగాలు క్షితిజ్‌ను చుట్టి ఆ గదంతా వ్యాపించాయి,

"నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను క్షితిజ్! నేనుఎన్నో ఏళ్ళుగా ఈ శాఖలో కృషి చేస్తున్నాను. మా రికార్డులూ టైమ్ మెషిన్స్ గురించి వున్నవైనం చాలా తక్కువ. అతిపురాతనమైన టైమ్ మెషిన్ ఓ మూడువందల ఏళ్ళనాటిది. అంటే అది మీ తర్వాత






మరో ఏడువందల ఏళ్ళ తర్వాత తయార చేయబడ్డదన్న మాట. దీన్ని బట్టి మేము అనుకున్న దేమిటంటే మీ కాల తర్వాత శాస్త్రీయంగా మానవజాతి వెనకపడిందేమోనని. మీ స కారంతో ఇప్పుడు దీని రహస్యాన్ని కనుగొనాలన్న కుతూహలంతో ను ఇక్కడికి వచ్చాను" అన్నాడు ప్రయోగ్.

కిజార్ వెంటనే అన్నాడు.

"వేరే పరీక్షలు ఇతర బృందాలు చే న్నాయి. ప్రయోగ్ సమస్య వేరు. అది ప్రత్యేకమైనది. అందు నేను అతడిని ఇక్కడికి తీసుకు వచ్చాను"

క్షితిజ్‌కి అర్థమయింది. మెకానికల్ సవ స్యలు, బయోలాజికల్ సమస్యలు వేరు వేరు శాస్త్రజ్ఞులు పరిశీలన స్తున్నారన్న మాట. పురాతత్వ శాస్త్రజ్ఞు డెలా అయాడు ప్రయో ! అవును భూతకాలం నుండి వర్తమానానికి వచ్చిన ప్రతి వస్తువూ అ ు పరిశీలనా పరిధిలోకి రావలసిందే మరి. తను కూడా ఒక స్పెసిమన్ ఒక రెలిక్! విపరీతంగా నవ్వొచ్చింది క్షితిజ్‌కి.

"ఇందులో చెప్పగలిగినంత గొప్ప విషయ ఏ మాత్రమూ లేదు. నిజానికి మీలాంటివారికి చాలా సులభంగా అర్థ మౌతుందనుకుంటాను." అని సంతోషంతో క్షితిజ్ చెప్పడం మొదలు పెట్ట ను.

మెకానిక్స్, బయాలజీ, ఎలెక్ట్రానిక్స్, సైకాలజీ, కెమిస్ట్రీ వాటిల్లో వచ్చిన ప్రగతి - కాలాన్ని, భౌతిక ప్ర ంచాన్నీ, మానవశరీర ధర్మాలనీ అధిగమించింది. అన్నిటినీ మించిన సమ్మిళ శాఖాశాస్త్రం వల్ల ఎన్నో విషయాలు సాంకేతికంగా ఋజువు బడ్డాయి.

"నేను తయారు చేసిన మెషిన్ లాంటి మెషి అన్నీ ఒకే రకమైన సూత్రాధారంగా నిర్మించబడ్డవి. క్లుప్తంగా మీ చెప్పాలంటే ఇక్కడ సైకోమెకానిక్స్ ప్రస్తావన తప్పదు. సైకోమె నిక్స్ సిద్ధాంతాలూ, వాటికి సంబంధించిన ముఖ్యసూత్రాలూ కా యాణాన్ని చాలా సులభం చేశాయి. సైకోమెకానిక్స్ వల్ల స్త్రజ్ఞులు కాలానికి మానవ శరీరానికి సంబంధం వున్నదని కనిపెట్ట . ఇంకా స్పష్టంగా చెప్పాలంటే మానవ శరీరం అనుభవించే సూక్ష తిసూక్ష్మమైన కాల ప్రవాహవేగానికి, దానివల్ల సంభవించే ఫలితాల మానవశరీరం మీద ప్రతిఫలించే మార్పులకు సంబంధం వున్నదని స్టీన్ అనే ప్రాచీన

శాస్త్రజ్ఞుడు చెప్పాడు. హెచ్. జి. వెల్స్ అనే రచయిత ఊహించాడు కూడా. కాలానుభూతిలో రెండు ముఖ్యాంశాలున్నాయి. ఒకటి అనుభవైకవేద్యమైన కాలం, ఇది సామాన్యం. రెండవది గోచర కాలం. ఇది పూర్తిగా గ్రాహ్యతకు సంబంధించినది.

అంటే కాలమానప్రకారం ఏ సంఘటనైనా వేగంగా జరిగినట్లుగా అనిపిస్తే దానికి అనుగుణంగా మానవ శరీరం కూడా దానికి అనుగుణంగా వేగాన్ని అనుభవపరంగా పెంచి కాలవేగానికి అనుయాయ క్రమంలో మార్పు చెందుతుంది. వైన్‌బర్గ్, లింగ్ చింగ్. శ్రీధర్ వంటి శాస్త్రజ్ఞులు ఆ రోజుల్లో తమ జీవితాల్ని పూర్తిగా సైకోమెకానికల్ పరిశోధనలకే అంకితం చేశారు.

ఈ అన్వేషణ ఇలా జరుగుతూనే వుండగా అనూహ్యమైన పరిస్థితుల్లో క్లార్క్ ఎఫెక్ట్ కనుగొన్నారు. కాలవేగ పరిస్థితుల్లో ఇరుక్కున్న శరీరానికి దగ్గరవున్న జడపదార్థాలకు కూడా ఈ విక్షేపణశక్తి అమలులోకి వస్తుందని తెలిసింది."

గదిలో ప్రశాంతత నిండి పోయింది, క్షితిజ్ మాటలు వింటున్న కిజార్, ప్రయోగ్ అతనిని కన్నార్పకుండా చూస్తున్నారు.

"ఒక బ్రతికి వున్న మనిషిని కాలాతిగమన పరిస్థితితో పెట్టిన తర్వాత, కాల ప్రయాణానికి కావలసిందల్లా ఆ శరీరాన్ని కాలప్రవాహంలో ప్రవేశింప చేయడమే. ప్రవేశానికి ముందే గమ్యాన్ని గురించిన మార్పులు చేయడం అవసరం. ప్రయాణానికి సంబంధించిన ఇతర సాంకేతిక సమస్యల్ని సైకో మెకానిక్స్ తేలిగ్గా విశదపరచింది. దాని కోసం మానవ మేధస్సుని ట్రెయిన్ చేయాలి. ఇందువల్ల కాలప్రయాణానికి కావలసిన ఇంధన శక్తిని మనోబలం సమకూరుస్తుంది."

ప్రయోగ్ సోఫా వెనక్కి వాలి గట్టిగా నవ్వాడు. క్షితిజ్ అతడి వంక విస్మయంతో చూశాడు. తాను చెప్పినదంతా అవక తవకగా, హాస్యాస్పదంగా ఉందేమోనన్న భావన వచ్చి కొద్దిగా సంకోచించాడు.

"అసంబద్ధంగా నవ్వినందుకు మీరు నన్ను క్షమించాలి క్షితిజ్."

"ఫరవాలేదు నేను చెప్పిన దానిలో ఏమైనా అశాస్త్రీయంగా వుందా?"

"లేదు! లేదు! నేనే అనాగరికంగా ప్రవర్తించాను!"



"ఏదో అతి ముఖ్యమైన కారణ వుండనిదే మీరు మాత్రం ఎందుకు అలా చేస్తారు. అదేదో నాకూ చెబితే నేనూ మీ ఆనందంలో పాలు పంచుకుంటాను." అన్నాడు చిర నవ్వుతో క్షితిజ్.

"ఇప్పుడే నాకు అర్థమైంది." అ న్నాడు ప్రయోగ్. "మీ మీద మంచి జోక్ లా తయారయింది మా ప శోధన. ప్రొపల్షన్ యూనిట్ కోసం మేము వెదికినదంతా వృథా శ్రవ ఎందుకంటే ఇంధన సంపత్తి అంతా మీ తలలో వుంది. ఇన్ని రోజుల ండీ మేము మెషిన్‌లో వెదుకుతున్నాము."

"అలాగా?" అన్నాడు క్షితిజ్ ... ద్దిగా బెరుకుగా "మీ రన్నది నిజమే."

"ఇంత వోపిగ్గా మాకు చెప్పినం కు కృతజ్ఞతలు. కొద్ది రోజుల్లో మళ్ళీ మనం కలుసుకోవాలి. మరోస మీతో మాట్లాడి ఈ కాల ప్రయాణాన్ని గురించి ఇంకా మీ దగ్గర లుసుకోవాలనుకుంటున్నాను. సెలవియ్యండి" అంటూ ప్రయోగ్ వెళ్ళి యాడు తలుపు వేపు. బిజార్ కూడా లేచి నిలబడ్డాడు, క్షితిజ్ చేతితో ఆపాడు.


"ప్లీజ్ బిజార్! ఏమి జరుగుతు ది? నా మెషిన్ మీదా నా మీదా మీరు చేస్తున్న పరిశోధనలు ఇంక పూర్తి కాలేదా? ఎన్నాళ్ళు ఈ ఇంటిలో ఖైదీలా వుండాలి నేను? యటికి వెళ్ళి మీ ప్రపంచాన్ని చూడాలని వుంది."

"క్షితిజ్! ఈ విషయంలో నేను ... స్సహాయుణ్ణి, మిమల్ని అప్పుడే బయటికి తీసుకుని వెళ్ళే అధికారం నా లేదు అదీకాక మేము అనుకున్న దానికన్నా ఎక్కువ కాంప్లికేష ... నచ్చాయి– మాకు సమాధానాలకన్నా ప్రశ్నలే ఎక్కువ ఎద వుతున్నాయి - ఇంకా మా చెకింగ్ పూర్తి కాలేదు- మరో వారం ర ... ల్లో అంతా పూర్తి చేస్తానను కుంటాను- అప్పుడు మీరు యథేచ్ఛగా ... గొచ్చు ఏమంటారు?"

"ఇంకా వారం రోజులే!"

"బహుశా వారం పట్టొచ్చు!" అ న్నాడు బిజార్.

"అంతకన్నా తక్కువ కాలం పట్టవచ్చుకూడా! మరి మీరు శలవిస్తే నే వెళతాను."




క్షితిజ్ అడ్డుపెట్టిన చేతిని సున్నితంగా ప్రక్కకి నెట్టి బిజార్ బయటికి వెళ్ళిపోయాడు - క్షితిజ్ స్థాణువులా నిలబడిపోయాడు - బయట ఏదో విమానపు రొద సన్నగా వినిపించింది.

మరో వారం రోజులిలా యింటిలో వుండాలంటే చాలా కష్టంగా దుర్భరంగా తోచింది- అయినా సరిపుచ్చుకుని ఎలాగోలా కాలక్షేపం చేయడానికి నిశ్చయించుకున్నాడు క్షితిజ్.

ఒక విధంగా ఈ "నోస్టాల్జియా" కొద్దిగా బాధాకరంగా పరిణమించింది– తనతో ఆ కాలాన్ని పంచుకుని భూమి మీద బ్రతికిన తన సహాధ్యాయులు, మిత్రులు, తనతో ఇటువంటి ప్రయాణాలకి బయలుదేరిన ఇతర మిత్రులు - ముఖ్యంగా ముగాగ్వే, యామాసాకి, చౌ - టుంగ్ - యాంగ్, వెలికోవ్‌స్కీ, బాబ్ రోజర్!

తనను ప్రేమించి ఈ ప్రయాణాన్ని మానుకోమని ఎంతో ప్రాథేయపడిన తన ప్రియురాలు నిశ్చల....వీళ్ళంతా ఏమై పోయారు.

ఏమై వుంటారో వూహించబోయి కొద్దిపాటి కలతతో ఆ వూహను విరమించుకున్నాడు


With best complimer s from :


Phone : 51458

**C AMODER VENKATESH**

Wl olesale, Retail Stationers & Paper Merchants

5-1 068/1, Gowliguda, Adjacent to Fire Station

HYDERABAD-500 012




వెంటనే నిశ్చల వున్న హాల్లో పీడిర ం వేసి చూశాడు - గుండె బరువెక్కి అనిర్వచనీయమైన వేదనతో క్షితిజ్ వుక్కిరి బిక్కిరయ్యాడు. నల్లని పొడుగాటి జుట్టుతో ఆలివ్ రంగులో ల ముఖంతో, ప్రాచీన శిల్పం లాంటి శరీరంతో నిశ్చల నవ్వుతూ ాట్లాడుతూ కనిపించింది. ఆమె బయాలజిస్ట్ - బయోగ్రావిటీ మీద ి శోధన చేస్తున్నది. ఈ ప్రయాణం గురించి చెప్పినప్పుడు ఇలా అన ...

"నీ నిర్ణయాన్ని మార్చడం నా ద్దేశం కాదు - క్షితిజ్ నీ మార్గనికి అడ్డుగోడ్డలి కాలేను- ఈ విశ్వంల ఎప్పుడో ఒకసారి కలుసు కోక మానం ప్రస్తుతానికి నా అన్వేషణే నా అత్యంత ముఖ్యమైనది. ఇప్పుడిప్పుడే నాకు సరైన సమాధానాలు లభి న్నాయి - నేను నిన్ను ప్రేమిస్తున్నాను- నీ ప్రయాణంలో నీతో రా లని నేననుకున్నా, కానీ ఇప్పుడు నేను చేస్తున్న పరిశోధన మధ్యల నిలిచిపోతుంది - అలా చేయాలన్న ఉద్దేశ్యం నాకు లేదు - మరో ళ్ళకి నీ ప్రయాణాన్ని వాయి దా వేయగలిగితే అప్పుడు మనం ఏ నా చేయవచ్చు - నేను ఈ సమస్యను గురించి బాగా ఆలోచించాను - ఇంతకంటే నాకు వేరే మార్గం తోచటం లేదు - అనవసరంగా కనీ రు గార్చి నీ మనస్సు మార్చాలంటే నాకసహ్యం- కాని నీవన్నా, నీ రిరమన్నా, నీ మనస్సు అన్నా నాకు చెప్పలేనంత ప్రేమ- ఐ లవ్ ి క్షితిజ్!"

"ఈ ప్రయాణానికి అన్ని ఏర్పాట్లు జ ాయి నిశ్చలా నేను వెళ్ళక తప్పదు- ఈ లోకం లో నీవెక్కడవునా నేను వెతుక్కుంటూ వెనక్కి వస్తాను." అన్నాడు క్షితిజ్ ఆనాడు

నిశ్చల ఎక్కడ వుంది ప్రస్తుతం? ఆమె నకంటూ నిర్ణయించిన భవిష్యత్‌లోకి వెళ్ళిపోయి వుంటుంది- ఎక్కడు ్న ఆమె కోసం అన్వే షణ సాగించాలని క్షితిజ్ నిర్ణయించుకున్నాడ - ఇక్కడ నుండి బయట పడితే తరవాతి కార్యక్రమాన్ని రూపొందించు వడానికి వీలవుతుంది.

మూడు రోజుల తర్వాత వచ్చిన ప్ర యోగ్‌కీ అతడికీ వాగ్వి వాదం జరిగింది.

"మీకెలా చెప్పాలో అర్థంకావడం లే . మా టెస్ట్ ఇంకా పూర్తికాలేదు. ఇంకా కొద్దికాలం పట్టవచ్చు మాకు ఏ మాత్రం అర్థంకాని విషయాలెన్నో బయటకు వస్తున్నా . మేము పూర్తిగా పరీక్షించి తృప్తి చెందేవరకూ మీరు ఈ ఇంటిల వుండడం తప్పదేమో అది చెప్పడానికే వచ్చాను. ఇక నేను వెళ్ళాలి. ఈ సారి నేను రావడంలో కొంత ఆలస్యం జరగవచ్చు. నేను అసలు రాకపోవడం కూడా సాధ్యమే! మిమ్మల్ని కలుసుకోవడం నాకు ఒక విధంగా ఎంతో సంతోషాన్నిచ్చింది. గుడ్‌బై క్షితిజ్" అన్నాడు ప్రయోగ్.

"మీరు అనేది నాకేమి బోధపడలేదు. మీరు ఇక్కడికి రాబో వడం లేదా? అయితే మీ బదులు మరెవరన్నా వస్తారా? నాకు ఇక్కడ ఏమి తోచడం లేదు. ఇంకా వున్నవన్నీ నాకు తెలిసినవే. క్రొత్తదనం కోసం నేనింత రిస్క్ తీసుకున్నానని మీకు తెలుసు. ఈ రొటీన్ పరిసరాలలో నేను భూతకాలాన్ని మళ్ళీ మననం చేసుకుంటూ బ్రతకటం నా కిష్టంలేదు. నేను — మనిషినే! మీలాగ! అర్థం చేసుకుంటారు కదూ?" అన్నాడు క్షితిజ్ ఆవేశంగా.


"మీ పరిస్థితి నాకు అర్థం అయింది. కాని నేను చేయగలిగింది ఇందులో ఏమాత్రం లేదు, నేను కేవలం నిస్సహాయుణ్ణి. ఈ నిర్ణయంలో వేరే వ్యక్తుల పాలు కూడా వుంది. అందుకనే మీరు కొన్నాళ్ళిక్కడ వుండక తప్పదు. దుస్సాహసంతో మీరు బయటికి పోవడానికి ప్రయత్నిస్తే వచ్చే ప్రమాదాలకి మా బాధ్యత ఏ మాత్రం వుండదు. ఈ సంగతి చెప్పడానికే ఈ సారి నేను వచ్చాను." అతడి కంఠంలో చిరు కాఠిన్యం తొంగి చూసింది. బయటకు వెళ్ళిన మరుక్షణం ఏదో విమానపు సన్నని రొద వినిపించింది.


క్షితిజ్‌కి ఈ హఠాత్పరిణామం అర్థం కాలేదు. జరిగిన సంఘటనల గురించి గదిలో పచారుచేస్తూ ఆలోచించాడు. తనని బలవంతంగా ఈ ఇంటిలో వుంచుతున్నారని అర్థమైంది. వీళ్ళకి తమ ప్రపంచం చూపడం అంటే ఇష్టం లేదా? ఎందుకని? తనవల్ల వాళ్ళకేమన్నా అపకారం జరిగే అవకాశం వుందా! అయితే తనతో చర్చిస్తే దాని విరుగుడు కోసం ప్రయత్నాలు చేయవచ్చు. అందరూ కలిసి ఆలోచిస్తే మార్గం కనపడవచ్చు. కాని వారికా వుద్దేశం వున్నట్లు కనిపించడం లేదు. ఏం చేయడం?

8

ఈ ప్రజలనూ, వాళ్ళ నగరాల్ని, వారి సాంకేతిక ప్రగతినీ స్వయంగా చూచి ఆనందించడానికి ఏ మాత్రం ఆస్కారం లేకుండా ఎన్నాళ్ళిలా గృహనిర్బంధం? ఇన్ని రోజులెలా గడిపాడో అర్థంకాలేదు. ఇదే విధంగా మరెన్నో రోజులు గడపడం దుర్భరంగా తోచి ఒక నిర్ణయానికి వచ్చాడు.

బయటికి పోవాలి! ఏదైనా సరే బయటికి పోయి ఈ ప్రపంచం ఎలా వుందో చూడాలి. ఇక్కడ వున్న గాలి, నీరువల్ల తనకేమీ ప్రమా






దంలేదు. కల్మషం లేని ప్యూర్ ఆక్సిజన్ భిస్తున్నది. బయటి వాతావరణం అందంగా ఆహ్లాదకరంగా వున్నది. ఆ రాత్రికి బయటకు పోయి చూసి తీరాలనుకున్నాడు. అది చాలా రిస్క్‌తో కూడినది, "లెట్ ఇట్ బి" అనుకున్నాడు.

○ ○ ○

రాత్రి నీడలు కమ్ముకుని ఇంటి చుట్టుముట్టాయి. వెన్నెల రాగానే బయటికి రావడానికి క్షితిజ్ సిద్ధ య్యాడు. హోమ్ కంప్యూటర్. నిర్దేశంతో ద్వారాలు తెరుచుకు న్నయి. బయట వెన్నెల్లో మైదాన మెరుస్తూ అందంగా కనిపించి . చంద్రుడిలో ఏదో మార్పు కనిపించింది. చంద్రకాంతి దాదాపు రెం రెట్లు వున్నట్లు గమనించాడు. వేరే మానవకల్పిత గ్రహాలు డా ఆకాశంలో తిరుగుతూ భూతలాన్ని కాంతితో నింపేస్తున్నాయి కంటికి కనిపించే గ్రహాకూటాల్లో.కూడా ఏదో మార్పు కనిపించింది ప్లానెట్ ఇంజనీరింగ్ వల్ల ఈ మార్పులు జరిగాయని అర్థమైంది. వ నవాళికి నివాసయోగ్యంగా ఎన్నో మార్పులూ, చేర్పులూ జరిగాయి. న్నిటికి కక్ష్యలో మార్పులు తేబడ్డాయి. వీటివల్ల ఋతువుల్లో వూ తీతమైన మార్పులు వచ్చి వుండాలి. ఆ గ్రహాల్లోని పదార్థాలలో ర యనిక మార్పులు తేవడం వల్ల అవి మానవుడికి ఏ మాత్రం ప్రమా రం కాకుండా మార్పుచెందాయి, మానవుడు మొదట చేసిన వ్యవ యం నేల మీద....తర్వాత సూర్యమండలంలోని అన్ని గ్రహాలమీ .... ప్లానెట్ హార్వెస్టింగ్ మానవప్రగతికి మరో అధ్యాయాన్ని తెర ంది.

తన పూర్వీకుల జిజ్ఞాసకూ వారి ఔన్నత్యానికీ మనస్సులో నివాళు లర్పించాడు. కాని వాళ్ళంతా ప్పుడేం చేస్తున్నారు?

ఆలోచిస్తూ పచ్చిక బయళ్ళమీద సుస్తున్నాడు క్షితిజ్. కొద్ది దూరంలో కనుచూపుమేరలో వెలుగు పించింది. ఆ వెలుగు వెనక ఆకాశాన్నంటి పొగ కనిపించింది. కాలు ప్రభావం కాదుకదా అనుకున్నాడు. కాని తాను పీలుస్తున్న గాలి ఆ సూచన లేనేలేదు. మరి కొంత సేపట్లో వెలుగువస్తున్న ప్రదేశా చేరుకున్నాడు. అది ఒక చిన్న పట్టణం. అంతా మినియేచర్ డిజైన్ చేయ బడి కట్టిన పట్టణం. గబగబా లోనికి ప్రవేశించాడు. ఘల్లో నడుస్తుంటే అక్కడి భవనాలు తనకంటే కొద్ది ఎత్తులో వుం దర్శనమిచ్చాయి. వాటిని జాగ్రత్తగా పరిశీలించాడు. నిజం అర్థమ సరికి నిర్విణ్ణుడైనాడు.

అది....అది....అతడు పుట్టి పెరిగిన పట్టణం!

అతడికి ఏ మాత్రం నమ్మ శక్యం గాకుండా వుంది. అవే రోడ్లు, అవే బిల్డింగ్స్....అవే! అవే! బాల్యకౌమార యవ్వన కాలంలో అతడి జీవితంలో ఒక భాగమైన ఈ టౌన్ ఇక్కడేం చేస్తున్నది? ఇక్కడెందుకున్నది? ఏ మార్పు లేకుండా!

తను పుట్టి పెరిగిన ఇంటినీ, తను ఆడి పాడిన బంధు మిత్రుల ఇళ్ళకీ, పరిగెత్తి. నడిచి ఉపయోగించిన సుపరిచితమైన ఆ రోడ్డును చూస్తూ కొంత సేపు గడిపాడు. తాను వెతుక్కుంటూ భవిష్యత్‌లోకి వచ్చింది భూతకాలాన్ని మళ్ళీ అనుభవించడానికి కాదు. ఎందు కిలా జరుగుతోంది? తాను ఆశించినదేదీ కనిపించడం లేదే! ఈ పజిల్ ఎలా సాల్వ్ అవుతుంది. ఎవరు సాయం చేస్తారు. ఏరీ మనుషులంతా? బిజార్‌కు సంబంధించిన మనుషులు, సైంటిస్ట్స్, వీళ్ళంతా ఎక్కడ వున్నారు.


ఉద్రేకంతో దాదాపు పరుగెత్తునే బయటకు వచ్చాడు. చుట్టూ దట్టంగా కమ్ముకున్న పొగ. ఆ పొగ అలలుగా కదిలి కరిగి పోవడం లేదు. దట్టంగా కమ్ముకుని గోడలా వుంది. పొగ దాదాపు ఘనీభవించినట్లు సాలిడ్‌గా వుంది.

దగ్గర కెళ్ళి ముట్టుకున్నాడు. ఏమీ చేతికి తగల్లేదు. చేతికి ఏమీ అంటలేదు కూడా, ధైర్యంగా పొగలోనికి చేయిని పోనిచ్చాడు. ఏమీ జరగలేదు. ఈ పొగ గోడ వెనక ఏముంది, దీనిలో ప్రవేశిస్తే ఏమవుతుంది. అన్న సందేహాలొచ్చాయి, జరిగేది జరగక మానదు అనుకుని పొగలోకి ప్రవేశించాడు క్షితిజ్. ఒకకలలాగా అంతా కరిగిపోయింది. తన కళ్ళ ముందు కనబడ్డ దృశ్యాన్ని చూసి అదిరిపోయాడు క్షితిజ్.

.... .... ....

అది ఒక మహానగరం, ఒకప్పుడు కోట్లాది మందికి ఆశ్రయమిచ్చి వుంటుంది. సూపర్ సిటీ! మెగా సిటీ! అతి విశాలమైన రోడ్లతో అనూహ్యమైన ఎత్తుకి పోయిన స్కై స్క్రాపర్స్ ఎన్నడూ చూడని విధంగా ఆకాశం వైపుకి సాగిపోయాయి. కాని అంతా దుమ్ము కొట్టుకుని వుంది. మనిషి కాలు అక్కడపడి ఎన్నో శతాబ్దాలయినట్లుగా వుంది. నిర్మానుష్యంగా, భయంకరంగా వుంది

....నేను చూడదల్చుకున్న సూపర్ సిటీ ఇదేనా? భవిష్యత్ నాకు ఇచ్చిన ఈ సిటీ మనుషులతో నిండి వుండాలే! ఎక్కడ ఆ మనుషులు? సూపర్ మెన్, ఆదర్శ మానవులూ ఏరి?



తలపైకెత్తి బిల్డింగ్ వంకకు చ స్తూ ఆలోచిస్తున్నాడు. ఆ బిల్డింగ్ తనకు తెలియని ఏదో పదార్థంతో కట్టబడింది. గ్లాస్ వుపయో గింపబడింది. బహుశా అది ప్లాస్టి గ్లాస్ ఏ ా అనుకున్నాడు. ఇంతలో భవనాలు అదిరేలా, గుండె కొట్టుకోవ ం ఆగేలా ఒక గంభీరమైన కంఠం పలికింది.

"స్వాగతం మహాశయా నీ* మా సుస్వాగతం"

ఉలిక్కిపడి మరుక్షణంలో సర్దు ున్నా, ఆ శబ్దాలు ఎక్కడ నుండి వస్తున్నాయో తెలుసుకోవాలని చు ా చూసేడు. కాని ఆ శబ్దం అన్నివైపుల నుండీ వస్తున్నది. ఆకాశం ుండీ, భవనాల నుండీ, ప్రతి మూల నుండీ గంభీరమైన కంఠస్వర తర ాలు వీచి తన 'మైండ్'లోకి ప్రవేశించసాగాయి.


"స్వాగతం ప్రయాణిక మహాశ ా! నీవు ఎక్కడినుండి వచ్చావో, ఏ సుదూర నక్షత్రజనిత గ్రహ పరితలంలో నుంచి వచ్చావో ఈ గ్రహంమీద కాలుపెట్టినందుకు మా స్వాగతం.

"మహాశయా! నీవు నిలుచున్నది ానవజాతిని కన్న భూతలం మీద. ఇది మానవులను కనిపెంచిన ప్రదేశ . ఈ భూమి చల్లనినీడలో, ఈ భూమి ఇచ్చిన ఆహారంతో పెరిగి పెద్ ది మానవాళి. ఇక్కడే ఇక్కడే అనంతశూన్యంనుండి....సృష్టికి ప్ప తెలియని 'సోర్స్'నుండి మానవజాతి ఉద్భవించి.... గాలినుండి, నీ ుండి, భూమినుండి జీవనా ధారాన్ని తీసుకుని వేలాది ఏళ్ళగా ణతిచెంది జలచరాలనుండి భూచరాలనుండీ, చతుష్పాద మృగాల ుండి, కపిమానవులనుండి అజ్ఞాన మానవులనుండి జనించిన మేము ా తరంలో మా సృష్టిలోని రహస్యాన్ని తెలుసుకున్నాము. ఈ తరా ముందే కొన్ని శతాబ్దాల నాడు బాధ, భయం, ఆకలి, అసూయ, ్షం, అసహనం, అమాను త్వం ఇంకా వీటికి సంబంధించిన ఇంత ావాలు ఒకవిధంగా తీసివేయ బడ్డాయి."

"నీవు చూస్తున్న ఈ నగరం, ఇం ఇతరమైన పరికరాలూ.... మేమూ.... మేమంటే ఈ గ్రహాన్ని వద తున్న చివరి మనుష్యుల చే నిర్మించబడిన ప్రత్యేక స్మారక చిహ్నాల న మేము.... మా చరిత్ర అంతా కాలనాళికలో భద్రంగా నిలువచే బడివున్నది. నీవు చూ లంచే చూడవచ్చు!

మా పని పూర్తయ్యాక మా రులను కలుసుకొనడానికి మేము వెళ్ళిపోతున్నాము. ఎక్కడికి పోతు ్నమో ఏ గృహాన్ని వెతు క్కుంటూ పోతున్నామో మాకే తెలియద

జన్మ ఇచ్చిన తల్లి ఒడిలో ఎవ ం జీవితాంతం బ్రతకడు. మొదట ఇంటిలో తిరుగుతాడు. ఆ తర్వా పుట్టిపెరిగిన వూరంతా తిరుగుతాడు. ఆ తర్వాత తనదేశం, ఆ ౯ భూమినంతటినీ తిరగ డానికి అర్థం చేసుకోవడానికే ప్రయత్నిస్తా ు.






అందువల్ల అతిథీ! నీకు మరో విజ్ఞప్తి చేస్తున్నాము, చుట్టూ చూడు.... మానవసంస్కృతిని ప్రతిబింబించే ఈ శిల్పా, ఈ యంత్రాలు, యంత్ర జనిత జీవుల్ని చూడు. ఇవన్నీ ః నవుని మనసులోనుండి పుట్టినవే!

ఏదో ఒకనాడు నీవూ అంతే చేస్తావు. వు నీ చేతులతో చేసిన, నీ మనోబలంతో సాధ్యం చేసిన వస్తుల్ని ఇ ంగే వదిలేసి మాలాగే నక్షత్రమండల్లాల్లో జ్ఞానాన్వేషిలా పయనిస్త ). అది నీ విధి!"

కంఠం ఆగిపోయింది.

క్షితిజ్ రోడ్ వైపు చూశాడు - ఆ అ ర్వ చంద్ర కాంతితో కనిపించిన దృశ్యాల్ని చూసి ఆగిపోయాడు.

వీధుల నిండా మెరుస్తున్న మర వ ంషులు.......రోబోట్స్, యంత్ర జనిత జీవులు వేలాదిగా బారులు తీరి ున్నాయి — లోహ శరీర్వాలతో ఎలక్ట్రానిక్ కళ్ళతో, అవి మెరుస్తున యి— మెరుస్తున్న వాటి కళ్ళు, కదలుతున్న మెకానికల్ కాళ్ళు తులు, వాటిలో నుండి వస్తున్న మాగ్నెటిక్, ఎలెక్ట్రికల్ తర ాలు క్షితిజ్‌ను చెప్పలేని అనుభూతికి గురి చేశాయి - వాటని బాగా ప ిలించాడు.

"ఇంతకి మీలో బిజార్ ఎవరు? ప్రయో ఎవరు?" అన్నాడు క్షితిజ్.

మొదటి వరసలో వున్న యంత్ర జనిత వ్యక్తి ముందుకు వచ్చాడు - అతడికి తనెరిగిన బిజార్‌కి ఏమీ ంబంధం లేదు — మానవ సంబంధమైన ఆహార్య వ్యవహారాలును పూ గా తీసి వేయబడ్డ యంత్ర జీవి అది - ఎంత భయంకరమైన తేడా! ు కున్నాడు క్షితిజ్ కాని జుగుప్సాకరంగా మాత్రం లేదు - బిజార్ ్నహశీలత, తనింకా మరిచి పోలేదు - మనిషిలా వుండటానికి బిజార్ ిన ప్రయత్నం పూర్తిగా విజయవంతం అని తోచింది.

"నేను బిజార్‌ని" ఇతడే "ప్రయో " అన్నది యంత్రజీవి.

"నిజం అర్థమైందా మీకు క్షితిజ్?"


"యస్"

"ఎలావుంది మీరు వెతికి వెతికి వచ్చిన ఈ భవిష్యత్తు?" క్షితిజ్ మాట్లాడలేదు - కొంచెం సేపు మవునంగావుండి అన్నాడు. "నేను వెతికినది భవిష్యత్తులోని మానవసమాజాన్ని! నేను మానవ పరిణామంలో అత్యున్నతులైన మానవులను కలవాలనీ వారితో జీవయాత్ర సాగించాలనీ ఈ ప్రయాణాన్ని తలపెట్టాను- కాని నేను కనుగొన్నది ఒక విధమైన "శిథిలాలని". నిజానికి నేను చాలా నిరాశ చెందాలి. కాని మరో విధంగా అంతులేని ఆనందం కలుగుతున్నది - నా తరం మనుషుల వారసులు వారి వారి ఇచ్ఛ ప్రకారం తాము కోరుకున్న దారుల్లో విశ్వాంతరాళ ప్రయాణీకులై వెళ్ళి పోయారు - నేను మాత్రం దారి తప్పిన పథికుడిలా వచ్చి, వారు వదిలి వెళ్ళిన పరిసరాల్ని దర్శించడంలోనూ. వారిని అర్థం చేసుకోవడంలోనూ సతమతమౌతున్నాను. ఇక నా అన్వేషణ ఈ అనంత విశ్వంలో వారిని కనుక్కోవటంలో నిమగ్నమై పోవటం! నేను కాలవాహినిలో ఒక బిందువులా కొట్టుకు పోతూ వుంటాను - నాకు కావలసిన వ్యక్తులను, ఇతర బుద్ధి జీవ ప్రాణులనూ వెతుకుతూ ఈ మహా విశ్వ నాటకంలో ఒక చిన్న భూమిక ను ధరిస్తాను- అంతే! ఇంకా ఏం చెప్పను." అన్నాడు క్షితిజ్.

"ఎంత అదృష్టవంతుడవు నీవు క్షితిజ్" అన్నాడు ప్రయోగ్.

"ఎందుకని" అన్నాడు ఆశ్చర్యంగా క్షితిజ్.

"ఎందుకా? ఎందుకంటే ఏమని చెప్పను? బానిసకి తన యజమానివట్ల ఎలాంటి ఫీలింగ్స్ వుంటాయో చెప్పగలవా? మేము మానవ మేధస్సులోంచి పుట్టిన పరికరాలం. ఇన్ని జెనరేషన్స్ మా పరిణామ క్రమానికి మానవమేధస్సే కారణం. ఆ తర్వాత మమ్మల్ని మేమే సృష్టించుకోనడం ప్రారంభించాము. మాకు ఆలోచించగల సామర్థ్యం వుంది, కాని మాకు నిజమైన అనుభూతుల్లేవు. అనూహ్యామైన విష



యాన్ని ఆలోచించగలిగే సామర్థ్యం మ కు లేదు. ఎంత క్లిష్టమైన సమస్యకైనా మేము సమాధానం కనుగొ ం, కాని ఆ సమస్యలలోని భావస్వరూపాన్ని మేము మానవసహజ ంతో అర్థం చేసుకోలేం. మానవుడు ప్రకృతి బిడ్డ, ఏదో ప్రయో ంతో సృష్టించబడినాడు. "మేము మానవుడి సేవకోసం, అతడి జన సార్థకత కోసం సృష్టించబడ్డ మామూలు పరికరాలం. ఆట వస్తు లం. అందుకే మాకు ఈ బలహీనత మీద భరించిలేని అసహాయత!'

ఎలక్ట్రానిక్ ఏజిటేషన్‌తో బిజార్ ాగిపోయింది. దాని వంటిలోని సర్క్యూట్స్ పిచ్చిపిచ్చిగా కదిలాయి

"నీకు హాని చేయాలని మాకు పునా మేము నిన్నే మీ చేయలేము. ఆ పురాతనమైన సూత్రాలు మాకు ప్రతి బంధకాలు. అసిమోఫ్ ప్రతిపాదించిన రోబొటిక్స్‌కి సంబంధించిన మూడు న్యాయాలు మమ్మల్ని సర్వవిధాలా నిరాయుధుల్నిగా ార్చివేశాయి."

"బిజార్! ఇంతకాలం మావల్ల ీకేం అన్యాయం జరిగింది? నీకు మానవుల ద్వేషం రావడానికి కారణ ఏమిటి?"

"మానవులు తమ సైకికల్ శాస్త్ర పయాల్లో మా ప్రమేయం లేకుండా తమ పరిశోధనలు జరుపుకున్నా ి నిజానికి మేధశ్శాస్త్ర విషయంలో యంత్రాలకు ఏమీ పనిలేదు. అ సువల్ల సైకో మెకానిక్స్ వంటి విషయాలు ఎక్కువగా తెలియకుండా పోయింది. ఇన్నేళ్ళ తర్వాత భూమికి వచ్చిన మొదటి మనిషివి నువ్వే. మిగిలినవాళ్ళం దరూ మాకు తెలియని వూహించలేని ప్రాంతాలకు వెళ్లిపోయారు: వాళ్ళల్లో ఎవరూ తమకు జన్మనిచ్చిన గ్రహం మీద ఇంతవరకూ మళ్ళీ కాలు పెట్టలేదు.

"నీవు వస్తున్న సిగ్నల్స్ మా ఇన్‌స్ట్రుమెంట్స్ గుర్తించినప్పుడు ఒక విధంగా ఆసక్తితో మేము ఎదురు చూశాము. నీ రాక గుర్తించగానే మేము ఎదురు చూశాము. నీ రాక గుర్తించగానే మేము నీ సబ్‌కాన్షస్ స్కాన్‌చేసి నీ బాక్‌గ్రౌండ్ అర్థం చేసుకుని, నీవు మాట్లాడే భాష, నీ స్థితిగతులు, నీ ఆరోగ్యానికీ, అభిరుచికీ సరిపోయేలాగా ఏ విధంగా నీకు కల్చరల్ షాక్ కలుగకుండా ఏర్పాట్లు చేశాము. మానవులుగా మారడం మాకు మానవులు నేర్పిన విద్యే! కంప్యూటర్ యుగంలో మనుషులు మమ్మల్ని తమ ఆకారాల్లో తయారు చేసేవారు మేము వారి పిల్లల్ని పెంచి విద్యాబుద్ధులు చెప్పేవాళ్ళం. మానవులను మా వంటిలోని భాగాల్లాగా చూసుకుని వారు ప్రగతి సాధన వేగంగా జరగడానికి వీలు ేశాము",

ఇంతకూ నేను చెప్పేదేమిటంటే ఇంతకాలానికి వచ్చిన మానవుణ్ణి ఇప్పటికి మాకు లభించిన అత్యున్నతమైన విజ్ఞానంతో శోధించి


PHONE PMBX 224201

# MARKFED

MARKFED efforts are simple but significant. We help stabilise agricultural p ices through processing industries. We also procure and sel food grains for the farmer as a price support operations.

We ensure bett r agricultural returns by providing important inputs like fer ilisers, pesticides etc.

We undertake g neral service activities like warehousing, agricultural a d industrial consultancy, etc to infuse the basic expertise needed for effective agriculture.


In addition to this we do a bit of consumer service too like distributing e sential commodities like oils, sugar and Vanaspathi.

Taking care of the farmer like no one else can.

K. N. SWAMY
General Manage

M. SRINIVASA RAO, M.L.A.
Chairman.

**A. P. Sta e Co-Operative Marketing Federation Ltd.,**
7th Flo , Parishrama Bhavan, Basheerbagh, HYDERABAD-29.




మేము కూడా ఈ లోహ సృంఖలాలనుండి త ంచుకుని విశ్వంలో బుద్ధి జీవుల్లా విశృంఖలంగా తిరగాలను కున్నాం. ని మా శ్రమ అంతా విఫలం అయింది."

"ఎందుకని బిజార్ !" అన్నాడు క్షితిజ్

"ఎందుకవో మాకు తెలియదు. మా ఎన్నటికీ తెలియకపో వచ్చు. సృష్ట్యంతం వరకూ అన్వేషించినా మ ు తెలియదేమో !"

"అదే ఎందుకు అని అడుగుతున్నాను" అ ్నడు క్షితిజ్.

"నీవు బసచేసిన ఇల్లు ఒక జెయింట్ సా నర్ ! నీశరీరం లోని ప్రతి అణువునీ, నీ మెదడులోని ప్రతి న్యూ ాన్‌ని మేము ఎనలైజ్ చేశాము. మాకు నీ జెనెటిక్ కోడ్ తప్ప ఏమీ ారకలేదు. నీశరీరంలో స్మృతులు తప్ప వేరే ఏమీ కనిసించలేదు. నీ దడులో నీవు ఏమి ఆలోచించబోతున్నావో మాకు ఏమాత్రం ి తుబట్టలేదు. ఇక నీ టైమ్ మెషిన్‌ను మేము అణువు అణువునా వి ిించి మళ్ళీ అమర్చాం. మేము ఆ పని చాలా తేలిగ్గా చేయగలిగాం. కా దాని కాలవాహినిలో ప్రయాణింపచేయడానికి కావలసిన మానసికశ మాకు లేదు. మా అపజయం నీ మేధస్సు వద్దనేనని మేము ఒప్పు క తప్పదు. అందుకే మానవజాతిమీద మాకు ఎడతెగని అసూయ. ీవు దయవుంచి ఇక్కడ నుండి వెళ్ళిపో." అన్నాడు బిజార్. అది ి రకంగా ఆజ్ఞలా, ఒక రకంగా వేడికోలులా వినిపించింది.

"కొద్ది దూరంలోనే మీ మెషిన్ భద్ర ంగా వుంది. మీరు ఇటు వెళ్ళవచ్చు" అన్నాడు ప్రయోగ్

"సరే ప్రయోగ్ నేను అలాగే వెళతా ." అని బిజార్, ప్రయో గ్‌లతో కరచాలనం చేయడానికి ముందుకి వచ్చాడు క్షితిజ్. అతనికి తగిలిన చేయి మొదట చల్లగా ఉక్కులా కఠినంగా ఉంది. క్రమేపీ రక్తమాంసాలతో నిండి చేతిలా మార్పుచెంది మెల్లగా మృదువుగా నొక్కింది.

అందరి మధ్యనుండి మెషిన్ వైపుకు నడుస్తూ. క్షితిజ్‌కు యంత్ర జీవులు దారినిచ్చాయి, తన టైమ్ మెషిన్ వెన్నెల్లో మెరుస్తూ కనిపించింది. అందులో ఎక్కి కూర్చుని మీటలు నొక్కి తన మనో శక్తిని ఏకాగ్రతతో సమీకరణం చేసి, మార్గాంతరం గురించిన నిర్ణయాన్ని మరోసారి చెక్ చేసుకుని కాలప్రవాహ ప్రవేశానికి మార్పులు చేసి సిద్ధమయ్యేసరికి తన శరీరం మార్పుచెందడం ప్రారంభించింది.

ఈ భూమినీ, ఆకాశాన్నీ, చంద్రుడు ఈలోకంలో శాపగ్రస్తుల్లా మిగిలిపోయిన ఈ అభాగ్య యంత్ర జీవుల్ని చూడటం ఇదే చివరి సారేమో !

ఈ ప్రశ్నలతో సతమతమౌతూ కాబోయే మార్పులకు మనస్సుని ఎడ్జస్ట్ చేసుకుని క్షితి భూషణ్ కాలప్రవాహంలోబడి తారామండలాల వైపు ప్రయాణం సాగించాడు. అతడు భూమిని వదలిన చివరి భూలోక మానవుడు.

తన మేధస్సుని వెలుగులోకి తెచ్చుకోవాలన్న ప్రయత్నం, మనిషి తన్ను తాను తెలుసుకొన్నాక మొదలుపెట్టాలి. ప్రాపంచిక మార్గాల్లో తన ప్రయాణం పూర్తయ్యాకే, మనిషి ప్రపంచాన్ని ంచి తన వేర్పాటుకి సమాధానం చెప్పగలడు.

